# 5.3.2010న ప్రదర్శనలు / ధర్నాల్లో పాల్గొనండి!

## డిమాండ్లు

1. పెంచిన ధరలు తగ్గించాలి.
2. బిఎస్ఎన్ఎల్‌తో సహా ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్టుమెంటు ప్రతిపాదనలు విరమించాలి.
3. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారితో సహా అసంఘటిత కార్మికులందరినీ 'అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రతా చట్టం-2008' పరిధిలోకి తేవాలి. ఈ చట్టం అమలుకు తగు నిధులు కేటాయించాలి.
4. కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకుని ఈ చట్టాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలి.
5. ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనేందుకు పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక పథకాల్లో భాగంగా ఆ పరిశ్రమల్లో ఉద్యోగాల తగ్గింపును నివారించాలి.

యుపిఏ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన తెలియజేసేందుకు, పై డిమాండ్స్ సాధించేందుకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, బిఎమ్ఎస్ తదితర కేంద్ర కార్మిక సంఘాలు మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తదితర కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు ననుసరించి 5.3.2010న .................. గంటల నుంచి ............... గంటల వరకు ...................................................... వద్ద జరుగు ధర్నా/ప్రదర్శనలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగు లందరూ పాల్గొనండి!

*అభినందనలతో*

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**....................................జిల్లా శాఖ**

## ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు 5.3.2010న సత్యాగ్రహం/జైల్‌భరో కార్యక్రమాలలో పాల్గొనండి!

- సిఐటియు, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐయుటియుసి, టియుసిసి, ఏఐటియుసి, ఏఐసిసిటియు, యుటియుసి పిలుపు
- ఈ పిలుపును అమలుచేయాలని కేంద్రం, రాష్ట్ర ఉద్యోగుల సంఘాలు, బ్యాంకు-ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాలు మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తదితర స్వతంత్ర సంఘాల నిర్ణయం
- బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొనాలి.

### డిమాండ్స్

1) ధరల పెరుగుదలను నివారించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు సరసమైన ధరలకు సప్లై చేయాలి. నిత్యావసర సరుకుల మార్కెట్‌లో స్పెక్యులేషన్‌ను నిషేధించాలి.

2) ఆర్థిక మాంద్యం వలన సంక్షోభాన్ని ఎదుర్కొం టున్న రంగాలలో ఉద్యోగాలు కాపాడేందుకు తగు చర్యలు ఈ రంగాలు కోలుకొనేందుకు ప్రభుత్వం ప్రకటిం చిన ప్రోత్సాహక పథకాలలో భాగంగా అమలు చేయాలి.

3) కార్మిక చట్టాలు ఉల్లంఘించే యాజమాన్యా లపై కఠిన చర్యలు తీసుకుని కార్మికహక్కులు కాపాడాలి.

4) 'అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టం- 2008'ని దారిద్ర్యరేఖకు దిగువన వున్నారా లేక ఎగువన వున్నారా అనే దానితో నిమిత్తం లేకుండా అసంఘటిత కార్మికులందరికి వర్తింపజేయాలి. అన్ని రంగాల అసం ఘటిత కార్మికులందరికీ జాతీయ కనీస సాంఘిక భద్రత అమలు చేసేందుకు తగిన జాతీయ నిధిని సృష్టించాలి.

5) ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్ట్‌మెంటు/ప్రైవేటీ కరణ విరమించాలి. ప్రభుత్వరంగ సంస్థలు తమ వద్ద గల రిజర్వు మరియు మిగులు నిధులను వినియోగించి తమ సంస్థను ఆధునీకరించేందుకు, అభివృద్ధి చేసేందుకు అనుమతించాలి. ఈ నిధులలో కొంత భాగాన్ని వినియో గించి ఖాయిలా పడిన ప్రభుత్వరంగ సంస్థలను పునరుద్ధ రించాలి.

యుపిఏ-2 ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగానే ధరలు విపరీతంగా పెరుగు తున్నాయి. పంచదార కొరత వుంటుందని తెలిసి కూడా విదేశాలకు ఎగుమతి చేసి లాభాలు దండుకొనేందుకు పారిశ్రామికవేత్తలను అనుమతించింది. ఆ తరువాత కొరత పేరుతో విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు మళ్ళీ వారికే రాయితీలిచ్చి ప్రోత్సహించింది. ఈ భారాలను ధరల పెరుగుదల రూపంలో సామాన్యులపై మోపుతున్నది. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి తక్కువ ధరతో రాష్ట్రా లకు కేటాయించే బియ్యం, గోధుమలను కేంద్ర ప్రభుత్వం తగ్గించి వేసింది. ఇంతేగాక ఆహారధాన్యాలు తదితర నిత్యా వసర సరుకుల మార్కెట్లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌ను, చట్టా వ్యాపారాన్ని ప్రోత్సహించి ధరలు విపరీతంగా పెరిగేం దుకు తోడ్పడింది. బడా వ్యాపారుల లాభాల కోసమే ఇదంతా చేస్తున్నది. ధరల పెరుగుదల ఉధృతంగా వున్న ఈ కాలంలోనే బడా కార్పొరేట్ సంస్థల లాభాలు 150 నుండి 300% పెరిగాయి. బడా పెట్టుబడిదారుల లాభాల కోసమే ధరలు పెంచే విధానాలను ఇది రుజువు చేస్తున్నది. వాస్తవం ఇది కాకుండా డబ్బుల చలామణీ అధికంగా వున్నందునే ధరలు పెరుగుతున్నాయి కాబట్టి బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి

అందుబాటులో వుండే రూ. 36,000 కోట్లను తగ్గిస్తూ రిజర్వు బ్యాంకు చర్యలు తీసుకున్నది. దీనివలన ధరలు తగ్గకపోగా ఆర్థికవ్యవస్థ కోలుకునే క్రమం దెబ్బతింటుంది.

ఆర్థికమాంద్యం వలన సంక్షోభంలో పడే అవకాశ మున్న రంగాలను ప్రోత్సహించే పేరుతో ప్రభుత్వం నాలుగు లక్షల కోట్ల రూపాయల ప్రోత్సాహకాలను పారిశ్రా మికవేత్తలకు కట్టబెట్టింది. కానీ ఈ ప్రోత్సాహకాలు లభిం చాలంటే ఉద్యోగులను తొలగించకూడదనే షరతును విధించేందుకు నిరాకరిస్తున్నది. ఈ ప్రోత్సాహకాల భారాన్ని సామాన్యులపై మోపుతున్నది.

కార్మిక హక్కుల వలన పారిశ్రామికవేత్తల లాభాలకు ఆటంకం కలుగుతున్నదనే పేరుతో కార్మికచట్టాల అమలును ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ఉన్న హక్కులనే కత్తిరించే ప్రయత్నాలు చేస్తున్నది.

దారిద్ర్యరేఖకు దిగువన వున్న అసంఘటిత కార్మికు లకు మాత్రమే 'అసంఘటిత కార్మిక భద్రత' చట్టాన్ని పరిమితం చేసి దారిద్ర్యరేఖకు ఎగువన వున్న అసంఖ్యాక అసంఘటిత కార్మికులకు ఈ చట్టం వలన ప్రయోజనం లేకుండా చేస్తున్నది.

బిఎస్ఎన్ఎల్‌తో సహా అనేక ప్రభుత్వరంగ సంస్థల వాటాల అమ్మకాన్ని ప్రతిపాదిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థల వద్ద భారీస్థాయిలో నిల్వ మరియు మిగులు ధనం వున్నప్పటికీ దానిని వినియోగించుకుని అభివృద్ధి చెందేందుకు వాటిని అనుమతించటం లేదు. ఉదాహ రణకు 30.7.2009న బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం ఇచ్చిన ప్రకటన ప్రకారం బిఎస్ఎన్ఎల్‌కు రూ. 76,133 కోట్లు నిల్వ మరియు మిగులు నిధి (రిజర్వు & సర్‌ప్లస్) వున్నది. కానీ దీనిని వినియోగించుకుని అభివృద్ధి చెందేందుకు తగిన స్వేచ్ఛను ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు ఇవ్వటం లేదు. అనేక ఆటంకాలను సృష్టిస్తున్నది. సంస్థను అభివృద్ధి చేయటంపై కాకుండా దాని వాటాల అమ్మకానికే ప్రాధాన్యత నిస్తున్నది.

ప్రభుత్వం అనుసరించే ఈ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిఐ టియు, ఏఐటియుసి తదితర వామపక్ష ట్రేడ్ యూనియన్లే గాక ఐఎన్‌టియుసి, బిఎంఎస్‌తో సహా అన్ని ట్రేడ్ యూని యన్లూ ఏకగ్రీవంగా నిర్ణయించాయి. అన్ని రంగాలలో పనిచేస్తున్న స్వతంత్ర ట్రేడ్ యూనియన్లు నిర్ణయించాయి. పైన తెలియజేసిన ఐదు డిమాండ్ల కోసం 5.3.2010న సత్యాగ్రహం/జైల్‌భరో కార్యక్రమాన్ని ప్రకటించాయి. బిఎస్ ఎన్ఎల్ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

*అభినందనలతో*

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**హైదరాబాద్ జిల్లా శాఖ**